క్లుప్తంగా

ఎల్‌ఓసీ అందజేత



బాధితుడికి ఎల్‌ఓసీ అందజేస్తున్న ఎమ్మెల్యే

షాద్‌నగర్: సీఎం సహాయనిధి పేదలకు వరమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఫరూఖ్‌నగర్ మండలం వెలిజర్ల గ్రామానికి చెందిన మట్ట యాదగిరిగౌడ్ గత కొన్నిరోజులుగా మోకాళ్ల సంబంధిత సమస్యతో బాధపడుతున్నాడు. కుటుంబ సభ్యులు అతడిని చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా ఆపరేషన్ చేయాలని వైద్యులు సూచించారు. ఆర్థికసాయం చేయాలని బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేను కోరగా వెంటనే స్పందించిన ఆయన సీఎం సహాయనిధి నుంచి రూ.1లక్షా 25వేలు మంజూరు చేయించారు. దీనికి సంబంధించిన ఎల్‌ఓసీ పత్రాన్ని ఎమ్మెల్యే గురువారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వాడ్యాల నర్సింహారెడ్డి, రాజు, జాంగారి జంగయ్య, అనిమి గణేశ్‌గౌడ్, జాంగారి రవి, వెంకటేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

నందిగామ: మండల పరిధిలోని అంతిరెడ్డిగూడ గ్రామానికి చెందిన ల్యాబ్ టెక్నీషియన్ ఆంజనేయులు ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా మృతుడి కుటుంబానికి తోటి ఉద్యోగులు గురువారం ఆర్థికసాయం అందించారు. ఈ సందర్భంగా షాద్‌నగర్ టీడీపీ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ.51వేల నగదును బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ అధ్యక్షుడు వడ్ల అరవింద్, సభ్యులు నవీన్‌రెడ్డి, శ్రీకాంత్, రమేశ్, ప్రసాద్, రాజేశ్, వెంకటేశ్, మధు, సురేశ్, పురుషోత్తం, విశ్వకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గణనాథుడి నిమజ్జనోత్సవం

మొయినాబాద్‌రూరల్: మండల పరిధిలోని కేతిరెడ్డిపల్లిలో దుర్గా యూత్ అసోసియేషన్ వినాయకుడి నిమజ్జనోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ దారెడ్డి వెంకట్‌రెడ్డి, ముదిరాజ్ సంఘం జిల్లా నాయకుడు రెడ్డిమాని యాదయ్య లడ్డూ వేలంపాటను కొనసాగించారు. వేలంలో చంద్రారెడ్డి 3.21లక్షలకు లడ్డూను కైవసం చేసుకోగా గణేషుడి వద్ద ఉన్న పండ్లను 61వేలకు రామాచారి కైవసం చేసుకున్నారు. అనంతరం గణనాథుడికి పూజలు నిర్వహించి నిమజ్జనానికి తరలించారు.

ఆధ్యాత్మిక చింతనతో ప్రశాంతత

షాబాద్: ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని పీసీసీ ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని చందనవెళ్లి గ్రామంలో వినాయకుడికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చేవెళ్ల స్వామి ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు నర్సింహారావు, జనార్దన్‌రెడ్డి, రామస్వామిగౌడ్, రాఘవాచారి, రాంచందర్‌రావు, వెంకటేశ్, రమేశ్ తదితరులు ఉన్నారు.

కార్మికుల సమస్యలపై నిరంతర పోరాటం

ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు నర్సింహారెడ్డి

కొందుర్గు: కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాడుతామని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు టంగుటూరి నర్సింహారెడ్డి అన్నారు. ఈ నెల 23, 24 తేదీల్లో శంషాబాద్‌లో నిర్వహించే రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను గురువారం కొందుర్గులో విడుదల చేశారు. ఈ సమావేశాలకు అన్ని గ్రామాల కార్మిక, కర్షకులు హాజరుకావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దుల జంగయ్య, సీపీఐ మండల కార్యదర్శి బాగ్లొ నర్సింహతో పాటు వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

నాణ్యమైన ఎరువులు అందించాలి

చేవెళ్ల: రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులను అందించాలని ఏడీఏ సురేశ్‌బాబు అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం మండలంలోని ఫర్టిలైజర్, సీడ్స్ దుకాణాల యజమానులతో మండల ఏఓ శంకర్‌లాల్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు గుర్తింపు పొందిన విత్తనాలు, ఎరువులనే అమ్మాలన్నారు. నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మినట్లు ఫిర్యాదులు అందితే కఠిన చర్యలు ఉంటాయని చెప్పారు. దుకాణాల వద్ద ఎప్పటికప్పుడూ స్టాక్ రిజిస్టర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా నూతనంగా చేవెళ్ల డివిజన్‌కు వచ్చిన ఏడీఏ సురేశ్‌బాబు, ఏఈఓ శంకర్‌లాల్‌ను దుకాణాల యజమానులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండలంలోని దుకాణాల యజమానులు, ఏఈఓలు తదితరులు ఉన్నారు.

ఓటరు జాబితా.. తప్పుల తడక

సమీక్షలో అధికారులపై నాయకుల మండిపాటు

- ఎక్కడి వారి పేర్లు అక్కడే ఉండేలా చూడాలి
- జాబితాను పారదర్శకంగా రూపొందించాలి
- సమావేశంలో అభిప్రాయాలు తెలిపిన నేతలు



షాద్‌నగర్: సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌చార్జి ఎంపీడీఓ జయంత్‌రెడ్డి



షాబాద్: సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ అపర్ణ

మొయినాబాద్‌రూరల్: గ్రామ పంచాయతీల్లో ఏర్పాటు చేసిన ముసాయిదా నూతన ఓటరు లిస్టులు ఏమాత్రం సరికాలేదని, అధికారులు లిస్టులను తప్పులు తడకలుగా చేసి ఏర్పాటు చేశారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాణయ్య పేర్కొన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ సంధ్య అధ్యక్షతన వివిధ పార్టీల నాయకులతో గ్రామంలో ఏర్పాటు చేసిన ఓటరు లిస్టులో సవరణలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాణయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వం ఓటరు లిస్టును సరిచేయమని అధికారులకు సూచించినా ఒక కుటుంబంలో ఉన్న ఓటర్ల పేర్లు రెండు, మూడు వార్డుల్లో ఉన్నాయని, ఓటర్లను ఒకటే వార్డులో ఉండే విధంగా చూడాలని తెలిపారు. ఈ సందర్భంగా సంధ్య మాట్లాడుతూ.. పంచాయతీ ఓటర్ల జాబితాను తయారు చేసి గ్రామ పంచాయతీలో ఈనెల 13వ తేదీన ప్రచురించారని తెలిపారు. ఇందులో ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 21వ తేదీలోపు తమకు తెలపాలని సూచించారు. 26వ తేదీన అభ్యంతరాలను డిస్పోజ్ చేసి, 28వ తేదీన తుదిజాబితాను ప్రచురిస్తామని చెప్పారు. ఏమైనా తప్పొప్పులు ఉంటే సరిచేసేందుకు కృషి చేస్తామన్నారు. సమావేశంలో ఎంపీఓ వెంకటేశ్వర్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కొంపల్లి అనంతరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కొత్త జైపాల్‌రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

షాద్‌నగర్: గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన ముసాయిదా ఓటరు జాబితాను గురువారం ఫరూఖ్‌నగర్ మండల పరిషత్ కార్యాలయంలో విడుదల చేశారు. ముసాయిదా ఓటరు జాబితాలో సవరణలు, అభ్యంతరాలపై ఇన్‌చార్జి ఎంపీడీఓ జయంత్‌రెడ్డి వివిధ రాజకీయ పార్టీల నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జయంత్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ముసాయిదా ఓటరు జాబితాను తయారుచేసినట్లు తెలిపారు. ఈ జాబితాలో సవరణలు, అభ్యంతరాలు ఉంటే వెంటనే తమకు తెలిపాలని ఆయన కోరారు. సమావేశంలో వివిధ పార్టీల నాయకులు చల్లా శ్రీకాంత్‌రెడ్డి, భీష్వ రామకృష్ణ, దొడల వెంకటేశ్, చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి, చందర్‌బాబు, దొడ్డి శ్రీనివాస్, డీటీ బాలవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

ఓటరుగా నమోదు చేసుకోవాలి

కేశంపేట: గ్రామాల్లో ఇటీవల ప్రచురించిన ముసాయిదా ఓటర్ల జాబితాపై అభ్యంతరాల కోసం రాజకీయ పార్టీల నాయకులతో మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ నెల 21 వరకు ఓటర్ల జాబితాపై అభ్యంతరాలను తెలపాలని ఎంపీడీఓ రవిచంద్రకుమార్‌రెడ్డి తెలిపారు. అర్హులైన వారు ఓటర్‌గా నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ అజాంఅలీ, ఎంపీఓ కిష్టయ్య, వివిధ రాజకీయ పార్టీల నాయకులు శ్రీధర్‌రెడ్డి, మురళీధర్‌రెడ్డి, రొల్లు రాఘురాంగౌడ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అభ్యంతరాలు తెలియజేయాలి

షాబాద్: ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని షాబాద్ ఎంపీడీఓ అపర్ణ పేర్కొన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామాల్లో ఒక కుటుంబంలో ఉన్న వారి ఓట్లన్నీ ఒకే వార్డులో ఉండేలా జాబితాను తయారు చేశామన్నారు. ఏమైనా తప్పొప్పులు ఉంటే సరిచేసేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మధు, ఎంపీఓ శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌రెడ్డి, ఆయా రాజకీయ పార్టీల నాయకులు తదితరులు ఉన్నారు.



మొయినాబాద్‌రూరల్: సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ సంధ్య



కేశంపేట: సమావేశంలో నాయకులు

ఎన్నికలకు సహకరించాలి

శంకర్‌పల్లి: పంచాయతీ ఎన్నికలు సజావుగా సాగేందుకు అన్ని రాజకీయ పార్టీ నాయకులు, కార్యకర్తలు సహకరించాలని ఎంపీడీఓ వెంకయ్య అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీ నాయకులతో ఓటరు జాబితాకి సంబంధించి ఎంపీడీఓ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఎంపీడీఓ మాట్లాడుతూ.. రాజకీయ నాయకుల సహకారం ఉంటేనే ఎన్నికలు సజావుగా జరుగుతాయని స్పష్టం చేశారు. సమావేశంలో తహసీల్దార్ సురేందర్, ఎంఈఓ అక్బర్, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



శంకర్‌పల్లి: వివరాలు నమోదు చేస్తున్న నాయకులు

21లోపు అభ్యంతరాలను తెలపాలి

నందిగామ: ఓటరు జాబితాలో ఏమైనా సవరణలు, అభ్యంతరాలు ఉన్నట్లయితే ఈ నెల 21లోపు గ్రామ పంచాయతీలలో సమర్పించాలని ఎంపీడీఓ సుమతి సూచించారు. మండల కేంద్రమైన నందిగామలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ సుమతి అధ్యక్షతన పలు రాజకీయ పార్టీల మండల అధ్యక్షులతో గురువారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ సుమతి మాట్లాడుతూ.. ముసాయిదా ఓటరు లిస్టులో ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే ఈ నెల 21లోపు తెలియజేయాలని సూచించారు. తమకు అందిన సవరణలు, అభ్యంతరాలు డీపీఓకు ఈ నెల 26న సమర్పిస్తామని, ఈ నెల 28న తుది ఓటరు లిస్టు జాబితా గ్రామ పంచాయతీలలో నోటీసు బోర్డులపై డిస్ప్లేజ్ చేస్తామని వివరించారు. కార్యక్రమంలో తహసీల్దారు రాజేశ్వర్, ఎంపీఓ తేజ్‌సింగ్, పార్టీల నాయకులు జంగ నర్సింహాయాదవ్, ఆంజనేయులు, నర్సింలు, చెన్నయ్య, రవి, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.



నందిగామ: మాట్లాడుతున్న ఎంపీడీఓ సుమతి

ప్రజా సంక్షేమమే ధ్యేయం

పీసీసీ ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి



పార్టీలో చేరిన వారితో మధుసూదన్‌రెడ్డి

షాబాద్: కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిందంటే తప్పదని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం పనిచేస్తుందని పీసీసీ ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని చందనవెళ్లి గ్రామంలో మధుసూదన్‌రెడ్డి, సీనియర్ నాయకులు చేవెళ్ల స్వామి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు నర్సింహారావు, కందివనం రామస్వామిగౌడ్, వడ్ల రాఘవచారి, బోనాల వెంకయ్య, పంతులు రాంచందర్‌రావు తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. రాష్ట్రంలో నియంతపాలన పోయి బడుగు, బలహీన వర్గాల ప్రభుత్వం వచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలు పేదల జీవితాల్లో వెలుగులు నింపుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నర్సింలు, వెంకటయ్య, చంద్రయ్య, నారాయణ, నర్సింగ్, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

పీసీసీ చీఫ్‌కు సన్మానం



మహేశ్‌కుమార్‌గౌడ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్‌రూరల్: పీసీసీ చీఫ్‌గా నియమితులైన మహేశ్‌కుమార్‌గౌడ్‌ను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్‌ను కలిసిన కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులు ఎమ్మెల్యేతో కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బీసీల అభివృద్ధికి పెద్దపీట వేస్తుందన్నారు. మహేశ్‌కుమార్‌గౌడ్‌కు పీసీసీ పదవిని ఇవ్వడంపై నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివశంకర్‌గౌడ్, ఓబీసీ తాలుకా అధ్యక్షుడు చంద్రశేఖర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్‌గౌడ్, సుదర్శన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మిలాద్–ఉన్–నబీ ర్యాలీ



షాద్‌నగర్‌రూరల్: ర్యాలీలో పాల్గొన్న ముస్లింలు



జేపీ దర్గాలో ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లింలు

నందిగామ: కొత్తూరు మండల పరిధిలోని జహంగీర్ పీర్ దర్గాలో మిలాద్–ఉన్–నబీ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లింలు, మతపెద్దలు, యువకులు గురువారం పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్ముల్‌నర్వ గ్రామంలోని మజీద్ నుంచి జేపీ దర్గా వరకు ర్యాలీ కొనసాగింది. ఈ ర్యాలీలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా శంషాబాద్ ఏసీపీ శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించిన బందోబస్తులో కొత్తూరు, నందిగామ సీఐలు నర్సింహారావు, ప్రసాద్‌లు, నలుగురు ఎస్సైలు, 40 మంది ఏఎస్సైలు పలువురు హెడ్‌కానిస్టేబుళ్లు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

షాద్‌నగర్‌రూరల్: మిలాద్–ఉన్–నబీ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లింలు గురువారం పట్టణంలో పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని పటేల్ రోడ్డు మజీద్ నుంచి ఫరూఖ్‌నగర్ కౌసర్ మజీద్ వరకు ర్యాలీ కొనసాగింది. కార్యక్రమంలో ఖాజీసయ్యద్ ముఖ్తదీర్‌అలీ, మహ్మద్‌అలీఖాన్ బాబర్, మహ్మద్ ఇబ్రహీం, జమ్మద్‌ఖాన్, ఎండీ.గౌస్, అడ్డు, బాబాగోరి, ముబీన్‌గోరి తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు అరెస్టులు సరికాదు

జెడ్పీ మాజీ వైస్‌చైర్మన్ ఈట గణేశ్



నందిగామ పోలీస్ స్టేషన్‌లో నాయకులు

నందిగామ: ప్రజాపాలన అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా నిర్బంధపాలన కొనసాగిస్తోందని మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు ప్రజాభవన్ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా పోలీసులు పలువురు బీఆర్ఎస్ నాయకులను గురువారం ఉదయమే ముందస్తు అరెస్టులు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా నిరసన తెలిపే అధికారం ఉన్నా కూడా పోలీసులతో ముందస్తు అరెస్టులు చేయిండం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అరెస్టయిన వారిలో సర్పంచ్‌ల సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, చేగూరు మాజీ పీఏసీఎస్ చైర్మన్ విఠల్, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్, సురేశ్ ఉన్నారు.

కొత్తూరులో..

కొత్తూరు మండలంలో అరెస్టయిన వారిలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు మెండే కృష్ణ, నాయకులు దేవేందర్‌యాదవ్ తదితరులు ఉన్నారు. అనంతరం మధ్యాహ్నం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు.

షాద్‌నగర్‌లో..

షాద్‌నగర్: పట్టణంలో మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్‌తో పాటు బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు, ముఖ్య నాయకులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. రైతుల పక్షాన తాము పోరాటం చేస్తుంటే ప్రభుత్వం పోలీసులతో అరెస్టులు చేయించడం సరికాదన్నారు.

సమస్యలను పరిష్కరించాలి

కొందుర్గు: గురుకుల పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని యూటీఎఫ్ నాయకుడు ప్రేమ్‌సాగర్ డిమాండ్ చేశారు. పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ యూటీఎఫ్, గురుకుల జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమం గురువారం రెండోరోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా కొందుర్గు గురుకుల పాఠశాల ఎదుట నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.

గర్భిణులు పోషకాహారం తీసుకోవాలి

షాబాద్: గర్భిణులు తప్పనిసరిగా పోషకాహారం తీసుకోవాలని మక్తగూడ అంగన్‌వాడీ టీచర్ విజయలక్ష్మి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని మక్తగూడ అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహార మాసోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పోషకాహారంతోనే తల్లీబిడ్డలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, తదితరులు ఉన్నారు.

గెలుపోటములు సహజం

శంకర్‌పల్లి: ఆటల్లో గెలుపోటములు సహజమని ఎంపీడీఓ వెంకయ్య, మోకిల సీఐ వీరబాబు అన్నారు. మండలంలోని మోకిల గ్రామంలో గురువారం చేవెళ్ల జోనల్ స్థాయి అండర్–14, 17 ప్రభుత్వ పాఠశాల బాలబాలికలకు వాలీబాల్ పోటీలు నిర్వహించారు. శంకర్‌పల్లి, చేవెళ్ల, షాబాద్ మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల నుంచి సుమారు 30కిపైగా జట్లు పోటీపడ్డాయి. అనంతరం పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఎంపీడీఓ, సీఐలు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ అక్బర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న ఎంపీడీఓ వెంకయ్య, సీఐ వీరబాబు

పాఠశాల అభివృద్ధిలో ఉపాధ్యాయులే కీలకం

పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి



ప్రిన్సిపాల్ టేనావతిని సన్మానిస్తున్న వెంకట్‌రెడ్డి

చేవెళ్ల: మండలంలోని ఆదర్శ పాఠశాల అభివృద్ధిలో ప్రిన్సిపాల్ టేనావతి, 17 మంది ఉపాధ్యాయుల బృందం పాత్ర ఎంతో కీలకమని పీఏసీఎస చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల నుంచి బదిలీ అయిన ప్రిన్సిపాల్‌తో సహా 17 మంది ఉపాధ్యాయులకు గురువారం పాఠశాల వద్ద వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పీఏసీఎస్ చైర్మన్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు ఆగిరెడ్డి, పాఠశాల కమిటీ చైర్మన్‌లు మహేశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్‌యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 11 ఏళ్లుగా ప్రిన్సిపాల్ టేనావతి తన ఉపాధ్యాయ బృందంతో ఎంతో కష్టపడి పనిచేసి ఆదర్శ పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకొచ్చారన్నారు. ఒకేసారి ఉపాధ్యాయులందరూ బదిలీ కావటం బాధాకరమన్నారు. ప్రిన్సిపాల్ టేనావతి మాట్లాడుతూ.. తన ఉద్యోగ జీవితంలో చేవెళ్లను ఎప్పటికీ మరిచిపోలేనని చెప్పారు. ఇక్కడ విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, నాయకులతో ఉన్న అనుబంధం మరిచిపోలేనిదన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ బృందానికి సన్మానం చేసి కొత్తగా వచ్చిన ప్రిన్సిపాల్ చిన్నపురెడ్డి, ఉపాధ్యాయులకు స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పీడీ ఆంజనేయులు, నాయకులు మల్లారెడ్డి, శ్రీనివాస్, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దుదాం

- మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్
- కొనసాగుతున్న స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాలు

షాద్‌నగర్‌రూరల్: స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ తమవంతు సహాయ సహకారాలను అందించాలని మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్ అన్నారు. గురువారం పట్టణంలో నరేందర్ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవ–2024 కార్యక్రమాన్ని నిర్వహించారు. వినాయక నిమజ్జనం తరువాత బొబ్బిలిచెరువులో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించారు. ప్లాస్టిక్ నిర్మూలనపై అవగాహన కల్పించారు. అదేవిధంగా తడి, పొడి చెత్తను వేరుచేసి ఇవ్వాలని, స్వచ్ఛతపై కాలనీ వాసులతో ప్రతిజ్ఞ చేయించారు. పరిసరాల పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటితో పాటుగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛత, పరిశుభ్రతను పాటించి పట్టణాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకన్న, నందకిషోర్, రీసోర్స్‌పర్సన్లు, మున్సిపల్ సిబ్బంది, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

మొయినాబాద్‌రూరల్: స్వచ్ఛతతోనే రోగాలు దూరమవుతాయని నక్కలపల్లి ప్రత్యేక అధికారి అహ్మద్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నిరంజన్‌గౌడ్‌లు పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామంలో ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామంలో మొక్కలు నాటారు. భవిష్యత్ తరాలు సురక్షితంగా ఉండాలంటే వారి కోసం మొక్కలు నాటి పెంచుదామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యాదగిరి, నిరంజన్‌గౌడ్, కారోబార్ నరేందర్, అంగన్‌వాడీ టీచర్ కాంతమ్మ, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



షాద్‌నగర్‌రూరల్: బొబ్బిలిచెరువులో వ్యర్థాలను తొలగిస్తున్న మున్సిపల్ కార్మికులు

పక్షోత్సవాలను విజయవంతం చేయాలి

శంకర్‌పల్లి: స్వచ్ఛతా హీ సేవ–2024లో నిర్వహించే కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఎంపీడీఓ వెంకయ్య పిలుపునిచ్చారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో మండల అధికారులు, గ్రామ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ.. గ్రామాల్లోని పారిశుద్ధ్య కార్మికులకు హెల్త్ చెకప్‌లు, ప్రతీ సంవత్సరం క్రమం తప్పకుండా ఇన్సూరెన్సులు, గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణపై పక్కా ప్రణాళికతో ముందుకెళ్లాలని, దోమల నివారణకు ఫాగింగ్ చేయించాలని సూచించారు. ఈ నెల 21 వరకు ఓటరు జాబితాపై అభ్యంతరాలు స్వీకరించాలన్నారు. అధికారులు విధుల్లో ఎవరూ నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యురాలు రేవతిరెడ్డి, టంగుటూరు వైద్యులు శ్రీనివాస్, నీటి పారుదల శాఖ ఏఈ రాధిక, ఏపీఓ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

శంకర్‌పల్లి: విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. గురువారం శంకర్‌పల్లి ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు స్వచ్ఛతపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం వారితో స్వచ్ఛ ప్రతిజ్ఞ, మానవహారం వంటి కార్యక్రమాలను చేపట్టారు. కార్యక్రమంలో కౌన్సిలర్ చంద్రమౌళి, హెచ్‌ఎం ఉమామహేశ్వరరావు, మేనేజర్ అంజన్‌కుమార్, పర్యావరణాధికారి ఆనంద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మొయినాబాద్‌రూరల్: నక్కలపల్లిలో మొక్కలు నాటుతున్న కాంగ్రెస్ నాయకుడు నిరంజన్‌గౌడ్



శంకర్‌పల్లి ఆదర్శ పాఠశాలలో మానవహారం చేస్తున్న విద్యార్థులు